నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి 1

శనివారం 06 మే 2023

7న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో 2023- 2024 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరో తరగతిలో ప్రవేశాల కోసం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థులకు ఈనెల 7వ తేదీన స్థానిక గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అమర్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశానికి సంబంధించి ఉదయం 10:30 నుంచి 12:30 గంటల వరకు 7,8,9 తరగతులకు సంబంధించి బ్యాక్‌లాగ్ సీట్ల కోసం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన వివరించారు. మొత్తం 864 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ప్రిన్సిపాల్ అమర్ సింగ్ తెలిపారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్టు తిప్పాపూర్ సర్పంచ్ స్వామి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు సాయిరెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి మాట్లాడుతూ.. గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి మల్లన్న గుడి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు వివరించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగరాజు, వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు సిద్ధిరాములు, ఉపసర్పంచ్ నర్సింలు, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ దుర్గారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ నర్సారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజయ్య, యూత్ అధ్యక్షులు ప్రభాకర్, నాయకులు రత్నం, కమలాకర్, మాణిక్యం, నర్సారెడ్డి, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్



ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం జీతాలు పెంచాలని, జిల్లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం రూ.6వేల నుంచి 8వేల వరకు చెల్లిస్తుందని, కానీ ప్రభుత్వం జీవో ప్రకారం మున్సిపల్ కార్మికులకు 60 జీవో ప్రకారం పారిశుధ్య కార్మికులకు రూ.16,500 వాటర్‌లో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ రూ.19600 చెల్లించాలని, బీమా పథకం అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం మొండిచేయి చూపించిందని పక్క రాష్ట్రమైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లిస్తుందని, ఆ విధంగానే తమకూ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా జీహెచ్ఎంసీ మున్సిపల్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు వెయ్యి రూపాయల వేతనాన్ని పెంచుతూ ప్రకటించిందని, ఈ ప్రకటన గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, రాష్ట్రంలో ఇప్పటికే పీఆర్సీ జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15వేల ఆరు వందలు మున్సిపల్ కార్మికులకు నిర్ణయించిందని, కానీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రెండు రంగాల కార్మికులను ఒకే విధంగా పోల్చుతూ ఒకే విధమైన వేతనాలు పొందుతున్న కార్మికులుగా చిత్రీకరించి ప్రజలను మభ్యపెట్టి మేడే సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులందరికీ వెయ్యి రూపాయల వేతనాన్ని పెంచుతున్నట్లు ప్రకటించారని, ఇది అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పంచాయతీ కార్మికుల పట్ల నిజమైన చిత్తశుద్ధి గనుక ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి 2021 జూన్ 27న దళిత ఎంప్లాయిమెంట్ సమావేశం సందర్భంగా పంచాయతీ కార్మికులకు నిర్ణయాత్మకమైన పీఆర్సీ తరహాలో వేతనాన్ని నిర్ణయిస్తామని పంచాయతీరాజ్ వ్యవస్థను పునర్ ప్రతిష్టిస్తామని కార్మికుల జీవితాలలో వెలుగులు నింపుతామని ప్రకటించారని, ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీ కార్మికులకు పీఆర్సీని అమలు చేయకుండా మోసం చేస్తూ ఒకే రకమైన పని చేస్తున్న మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల మధ్య వ్యత్యాసాన్ని చూపిస్తూ మున్సిపల్ కార్మికులకు మాత్రమే జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి వివిధ కేటగిరీల వారిగా వేతనాలు చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, పద్మ, గంగారం, గణేష్, రాధా, పసియోదిన్, మల్లేష్, శంకర్, లక్ష్మీ, గంగవ్వ, సాయవ్వ, ముత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలు ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఆటల పోటీలు ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ కర్రే మాధవి బాల్‌రాజ్‌గౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన 'చీఫ్ మినిస్టర్ కప్ 2023' కమిటీ సభ్యులతో ఆటల పోటీల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ ఆటల పోటీలు ఈ నెల 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో నిర్వహించనున్నట్టు తెలిపారు. కావున మండలంలోని 15-35 సంవత్సరాల యువతీ యువకులు పాల్గొనేటట్టు అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీఓ ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ జీవన్, ఏఎస్ఐ, స్థానిక పీఈటీలు పాల్గొన్నారు. మండలంలోని ఆసక్తి గల యువతీ యువకులు ఈక్రింది నెంబర్‌కు (9849522001) సంప్రదించాలని తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- రైతుల డిమాండ్
- రాస్తారోకో

నవతెలంగాణ-మోపాల్/బిచ్కుంద



మోపాల్ : రాస్తారోకో చేస్తున్న రైతులు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తానాకుర్దు గ్రామంలోని మోపాల్ వెళ్లే రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. చేతికొచ్చిన ధాన్యం.. ఆరబెట్టే క్రమంలో తడిసిపోయిందని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలన్నారు. రైసుమిల్లర్లు కడ్తాతీయొద్దని కోరారు. తమ సొసైటీ పరిధిలో దొడ్డు రకం ధాన్యం కొనుగోలును ఇంకా ప్రారంభించలేదని, కేవలం సన్నరకం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, వెంటనే దొడ్డురకం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకో చేయడంతో వెంటనే అక్కడికి మండల వ్యవసాయాధికారి రవీందర్‌రెడ్డి, ఎస్ఐ మహేష్, ఏఈవో చక్రపాణి చేరుకుని రైతులను సముదాయించారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించారు. రాస్తారోకోలో రైతులు కంజర భూమయ్య, కుచంపల్లి విజయ్ కుమార్‌రెడ్డి, పాల నారాయణ, లింగం, తిరుపతి కిషన్, తదితరులు పాల్గొన్నారు.



బిచ్కుందలో..

ఎకరాకు రూ.40వేలు పరిహారం చెల్లించాలి..

బిచ్కుంద : గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేతికొచ్చిన పంటలు పూర్తిగా నష్టపోయాయని, ప్రభుత్వం రైతులకు ఆదుకునే విధంగా ఎకరాకు రూ.40వేల చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిచ్కుంద మండలంలోని గుండెనెమలి రైతులు బిచ్కుంద బాన్సువాడ ప్రధాన రహదారిపై బీజేపీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. బీజేపీ రైతులకు అండగా ఉంటుందని అకాల వర్షాలతో పంట నష్ట పరిహారంగా ఎకరాకు రూ.40 వేలు చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల నుంచి ఎలాంటి తరుగు లేకుండా రైస్‌మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార డిమాండ్ చేశారు. గంటపాటు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించడంతో బాన్సువాడ, బిచ్కుంద రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు, తహసీల్దార్ భరత్ రైతులను సముదాయించారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు అరుణతార రైతులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గం

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండల గౌడ సంఘం కమిటీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు బి.నర్సాగౌడ్, అధ్యక్షుడు ఎం.చంద్రగౌడ్, ఉపాధ్యక్షులు బి.యాదగౌడ్, టి.నాగగౌడ్, ప్రధాన కార్యదర్శి చక్రధర్‌గౌడ్, కార్యదర్శి ఆర్.మల్లగౌడ్, కోశాధికారి ఎం.రాజాగౌడ్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పిట్లం

ఉపాధిహామీ పనులను జాబ్ కార్డు కలిగిన కూలీలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం మండలంలోని కిష్టాపూర్‌లో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈదురుగాలుల వడగండ్ల వర్షాల కారణంగా ఉపాధి హామీ పనులను కూలీలు ఉదయమే ముగించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన కూలీరేట్లను ప్రతి ఒక్కరూ అధిగమించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీవో శివ, టీఏ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏఈవో

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను క్లస్టర్ ఏఈఓ విజయ్ గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి స్మార్ట్ టీవీ అందించిన యువకులు



స్మార్ట్‌టీవీ అందజేసిన యువకులు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని మావందికలాన్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన యువకులు కిషోర్ పటేల్, సాయినాథ్, శివ, సందీప్, శుభం, రాజు, చంద్రకాంత్, భీమ్రావు, డాక్టర్ సురేష్, సంతోష్ ఆధ్వర్యంలో స్మార్ట్ టీవీ, బ్లూటూత్‌ను సర్పంచ్ సూర్య లక్ష్మయ్య చేతుల మీదుగా శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్య లక్ష్మయ్య మాట్లాడుతూ.. గ్రామ యువకులు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులకు విజ్ఞాన వినోదాన్ని అందించుటకు అంగన్వాడీ కేంద్రానికి స్మార్ట్ టీవీ అందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా యువతను ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గోపి లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త సవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్నీ మిల్లర్లు తీసుకోవాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్
- స్పీకర్ చొరవతో బాన్సువాడ మిల్లర్లతో సమావేశం
- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-నసురుల్లాబాద్



మాట్లాడుతున్న కలెక్టర్

తడిసిన ధాన్యాన్నీ మిల్లర్లు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. అకాల వర్షంతో వరి ధాన్యానికి మొలకెత్తడంతో రైతులు కన్నీరు మున్నీరు కాగా తేమ శాతం పేరుతో రైస్ మిల్లర్లు విక్రయించిన ధాన్యం బస్తాలను తీసుకోకపోవడంతో నవతెలంగాణ పత్రికలో 'మిల్లర్ల కొర్రీలు' అనే శీర్షికన శుక్రవారం కథనం ప్రచురితమైంది. స్పందించిన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని తీసుకోవాలంటూ ఆదేశించడంతో శుక్రవారం జిల్లా కేంద్రంలో రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు దించుకోవాలని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని తీసుకోకపోతే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. లక్ష్యానికి అనుకూలంగా మిల్లింగ్ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిసిన ధాన్యాన్ని సహకార, వ్యవసాయ అధికారులు అంచనా వేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల లింగం, ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్ట్ జాబ్ పేరుతో సైబర్ నేరం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఆ ఉచ్చులో పడి అమాయకులు మోస పోతున్నారు. రోజుకో కొత్త రకం మోసంతో నేరగాళ్లు వల వేస్తున్నారు. తక్కువ టైంలో ఎక్కువ డబ్బు సంపాదించొచ్చు అనుకున్నవాళ్ల ఆశల్ని సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా మరొక సైబర్ స్కామ్ తెరమీదకు వచ్చింది. పార్ట్ టైం జాబ్ పేరుతో లక్ష రూపాయల మేర లూటీ చేశారు. విషయం తెలుసుకున్న బాధితులు మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం సంగెం గ్రామానికి చెందిన బ్యాటరీ శ్రీనివాస్ రెండు నెలల క్రితం కుమారుడి కోసం అమెజాన్‌లో ఓ పుస్తకం తెప్పించాడు. పుస్తకం తీసుకున్న రెండు రోజుల తర్వాత లైన్‌ఇన్ అమెజాన్ అనే పేరుతో శ్రీనివాస్ ఫోన్‌కు పార్ట్ టైం జాబ్ ఉందంటూ వాట్సాప్‌లో మెసేజ్ వచ్చింది. 18 ఏప్రిల్‌న ఇంట్లో కూర్చొని పార్ట్ టైం జాబ్ చేస్తూ సంపాదిచొచ్చు అని అనుకున్న ఆ బ్యాటరీ శ్రీనివాస్ కొడుకుకు తనకు మెసేజ్ వచ్చిన వాట్సాప్ నెంబర్‌కు కాల్ చేసి మాట్లాడాడు. సెల్ ఆన్ అమెజాన్ అనే సంస్థలో సభ్యత్వం పొందాలంటే ముందుగా 8వేల 8 వందల రూపాయలు జమ చేయాలంటూ మెసేజ్ పెట్టారు. బాధితుడు డబ్బులు పంపిన మరుసటి రోజున 300 ఒకసారి 600 మరోసారి ఆన్‌లైన్‌లో బోనస్ పేరుతో డబ్బులు పంపించారు. వాళ్ల డబ్బులు పంపడంతో యువకుడికి ఆశ పెరిగింది. మీ సభ్యత్వం క్రెడిట్ స్కోర్ పెరగాలంటే మరో 32,800 పంపాలంటూ మెసేజ్ పెట్టారు. వారి నుంచి ఎలాంటి బోనస్ రాకపోవడంతో బాధితులు తమ డబ్బులు ఇవ్వాలంటూ పలుమార్లు ఫోన్ చేశారు. మీ డబ్బులు మీకు కావాలంటే 41,600 రూపాయలను రెండో విడతగా పంపించండి రెండు కలిపి పంపిస్తామని హామీ మెసేజ్ చేశారు. చేసేదేం లేక మూడో విడతగా 58వేల 8వందల వేల రూపాయలను పంపించారు. అన్ని కలుపుకొని ఒక లక్ష నాలుగు వేల రూపాయలను ఆ సంస్థకు పంపించారు. ఆ తర్వాత మొదలయింది అసలు కథ. పార్ట్ టైం జాబ్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేయాలంటూ.. దశల వారీగా రూ.ఒక లక్షల 4వేలు చెల్లించుకున్నారు. ఆ డబ్బంతా తీసుకొని ఉడాయించారు. రెండు వారాల నుంచి ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదు. దీంతో బాధితులు చేసేదేమీ లేక నసురుల్లాబాద్ పోలీస్‌స్టేషన్లో ఈనెల 2వ తేదీన ఫిర్యాదుచేశాడు. నస్రుల్లాబాద్ పోలీసులు వివరాలని సేకరించి క్రైమ్ బ్రాంచ్‌కు కేసు పంపిస్తామని నసురుల్లాబాద్ ఎస్సై తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మద్దతు ధర పొందాలి
- చైర్మెన్ సజ్జనపల్లి సాయిరాం

నవతెలంగాణ-గాంధారి/మద్నూర్



గాంధారి : కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మద్దతు ధర పొందాలని చైర్మెన్ సజ్జనపల్లి సాయిరాం అన్నారు. శుక్రవారం మండలంలోని ముదిల్లి సొసైటీ పరిధిలో గండివేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రాధ బలరాంతో కలిసి సొసైటీ చైర్మన్ సజ్జనపల్లి సాయిరాం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలోని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న రూ.1962 మద్దతు ధర పొందాలని ఆయన రైతులకు సూచించారు. దళారుల నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గండివేట్ సర్పంచ్ అబ్దుల్ ఫారుక్, ప్రజాప్రతినిధులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

మద్నూర్ : మండలంలో మొక్కజొన్న పండించిన రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ కోరారు. శుక్రవారం సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు మద్దతు ధర క్వింటాకు రూ.1962 ప్రకటించిందని, ఈ మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మున్నూరు శంకర్‌రావు, విండో కార్యదర్శి జే బాబురావు, సర్పంచ్ సురేష్, విండో డైరెక్టర్లు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆశయ సాధనకు కృషి చేయాలి

- బిచ్కుంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

నవతెలంగాణ-బిచ్కుంద

విద్యార్థులు తమ ఆశయాలను నెరవేర్చుకోవడానికి విద్యార్థి దశ నుంచే కష్టపడడం నేర్చుకోవాలని తాము కలలుగని నిర్మించుకున్న ఆశయ సాధనకు కృషి చేయాలని బిచ్కుంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జీ అన్నారు. శుక్రవారం బిచ్కుంద డిగ్రీ కళాశాలలో మొదటి ద్వితీయ, సంవత్సరం విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ మాట్లాడుతూ.. విద్యార్థులు డిగ్రీ తర్వాత ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో కొలువుదీరాలని కళాశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీడీసీ మెంబర్స్ కోలవార్ కుమార్‌సేట్, అసద్ అలీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు శ్రీకాంత్, విట్టల్‌రెడ్డి, సంగమేశ్వర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

అకాల వర్షాలకు రైతులు ఎంతగానో నష్టపోయారని, వరి కొనుగోలు కేంద్రాలకు, రైతులు తరలించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాయకుండా, కొనుగోలును వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల పట్ల కపట ప్రేమను చూపిస్తుందని, 914 ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిన్నదని ప్రాథమిక విచారణలో తేల్చి, 14 ఎకరాలకే రైతులకు నష్టపరిహారం చెల్లించటం, భారతదేశ రైతు పార్టీ అని చెప్పుకునే బీఆర్ఎస్‌కే చెల్లుతుందని విమర్శించారు. వరి పంట నష్టపోయిన ప్రతి రైతుకూ 30,000 నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ సమ్మేళనాలతో ఢిల్లీ, మహారాష్ట్రలో తిరుగుతూ పార్టీ ఆఫీసులు ప్రారంభించడం కాదని, 100 ఎకరాలు ఉన్న రైతులకు రైతుబంధు ఇవ్వటం కాదు, కష్టపడి పండించిన రైతు, వరి పొలాల్లో, కొనుగోలు కేంద్రాల్లో వారి బాధలు వర్ణనాతీతని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. వరి ధాన్యం తరలించడానికి రవాణా వాహనాలను అందుబాటులో ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రభుత్వం చర్యలు తీసుకొని, కొనుగోలు చేసిన ధాన్యానికి, వెంటనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐలు అబిద్ బేగ్, వెంకటరావు సూచించారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని బొమ్మన్ దేవ్‌పల్లి చౌరస్తాలో నసురుల్లాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, లోన్ యాప్, ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి యాప్స్‌లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి డబ్బులు అడిగే వారితో జాగ్రత్త వహించాలని పోలీసు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు అధికారులుగా మాట్లాడేవారిని, రుణాలు ఇస్తామని చెప్పే వారిని నమ్మొద్దన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల సమాచారాన్ని డయల్ 100కు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అపరిచితుల మాటలను నమ్మొద్దని, వారికి ఎలాంటి వివరాలు చెప్పొద్దని, మోసపూరిత ఫోన్‌కాల్స్, మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. అవగాహనతోనే ఆన్‌లైన్, సైబర్ మోసాలను అడ్డుకోవచ్చని ఏఎస్ఐలు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రైతులు, ప్రజలు ఉన్నారు.

బుద్దుని సూక్తులు పాటిద్దాం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/ఆర్మూర్

బుద్దుని సుక్తులు పాటిద్దామని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు అన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా పాములబస్తీలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య అధ్వర్యంలో బుద్ధ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎడ్ల నాగరాజు హాజరై మాట్లాడారు. బుద్దుని బోధనలు వింటూ ఆయన అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు. బుద్దుడు చెప్పిన సూక్తులను వివరించారు, కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు, పాముల బస్తి నూతన అధ్యక్షులు బత్తుల కిష్టయ్య, జిల్లా కార్యదర్శి నాంది వినయ్ కుమార్, సహాయ కార్యదర్శి వెంకట రమణ, చంద్ర మోహన్, విజయ్ సాలుంకె, దయానంద్ సోన్కంబ్లే, నగర కార్యదర్శి బట్టి గంగాధర్, కోశాధికారి సిద్ధం రాజేందర్, ఉపాధ్యక్షులు సల్ల బాలయ్య, రామ్ చందర్, స్వామి, టీపీ నారాయణ, మహిళా అధ్యక్షురాలు సిద్ధం మాధవి, పాములబస్తీ నూతన కమిటీ సభ్యులు, మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు విరాళం

నవతెలంగాణ-సిరికొండ



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం 8వ రోజు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమ్మెకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, సొసైటీ చైర్మన్ ప్రజాప్రతినిధులు తమ మద్దతు తెలిపారు. సమ్మెకు ఆర్థికంగా తమవంతుగా మండలంలోని సర్పంచులు 8 వేల రూపాయలు విరాళంగా అందించారు. జేపీఎస్ ల సమస్యలు సత్వరమే ముఖ్యమంత్రి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చెర్మెన్ మైలారం గంగారెడ్డి, సర్పంచులు పోడేండ్ల రమేష్, బొబ్బిలి రాజు, గద్దల గంగాదాస్, శ్రీకాంత్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమ్మె షురూ

నవతెలంగాణ-ఏర్గట్ల/కమ్మర్‌పల్లి/మాక్లూర్

తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే ఈ నెల 5 నుండి సమ్మెకు వెళ్తామని చెప్పిన పంచాయతీ కారోబార్లు, సిబ్బంది అనుకున్న విధంగానే శుక్రవారం సమ్మెను ప్రారంభించారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె ఇలానే కొనసాగిస్తామని టీజీకేఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక మారుతి, మండలాధ్యక్షులు సాయన్న తెలిపారు. సమ్మెలో కారోబార్లు,వాటర్ మెన్లు,ఎలక్ట్రీషన్లు,సపాయి సిబ్బంది, ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.



మాక్లూర్‌లో..

మాక్లూర్:మండలంలోని గ్రామపంచాయతీ కారోబార్స్, సిబ్బంది యూనియన్ తమ సమస్యల పరిష్కారంకోసం శుక్రవారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కారోబార్లు, వాటర్ మ్యాన్‌లు, డ్రైవర్, ఎలక్ట్రీషన్లు, స్వీపర్లు మండల కార్యాలయం ముందు టెంట్ వేసుకొని సమ్మె చేపట్టారు. కనీస వేతనం రూ. 21,500 ఇవ్వాలని, సిబ్బందికి 51 జీవో సవరించి కేటగిరిల వారీగా (సఫాయి, పంపు ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, ట్రాక్టర్ డ్రైవర్) హెూదా కల్పించి కనీస వేతనం రూ.15,500 ఇవ్వాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి, బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామ పంచాయతీ నిధుల నుండి కాకుండా నేరుగా వేతనాలు ప్రభుత్వమే సిబ్బంది అకౌంట్లలో వేయాలని, పి.ఎస్.ఇ.ఎస్.ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రామ పంచాయితి సిబ్బంది ప్రమాదవశాత్తు మరణించినట్లయితే వారికి రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో మండల అధ్యక్షులు అర్. బాలకిషన్, జిల్లా అధ్యక్షులు, సుధకర్, కార్యదర్శి నర్సారెడ్డి, క్యాషన్ బలరాజ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఏర్గట్ల : సమ్మెలో కూర్చున్న జీపీ సిబ్బంది

కమ్మర్‌పల్లి: ఈనెల 5వ తేదీలోగా గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు అధికారులకు అందించిన సమ్మె నోటీసులో పేర్కొన్నట్లుగానే సమ్మె బాట పట్టారు. మండల కేంద్రంలోని 63 నంబర్ జాతీయ రహదారి పక్కన హాస కొత్తూర్ చౌరస్తా వద్ద తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్స్ అండ్ సిబ్బంది యూనియన్ ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు తలారి రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్లను మల్టీపర్పస్ విధానం నుండి మినహాయించి పంచాయతీ కార్యదర్శికి అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రత్యేక హెూదా కల్పించాలన్నారు. పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, బీమా సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బాజే సాహెబ్, రమేష్, భరత్ కుమార్, మండల సపాయిలు, ఎలక్ట్రీషియన్, పంపు ఆపరేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..

కేశాపూర్ నర్సరీ నిర్వహణ తీరుపై కలెక్టర్ అసంతృప్తి

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

పచ్చదనం పెంపొందించడంలో భాగంగా నిజామాబాద్ రూరల్ మండలంలోని కేశాపూర్ గ్రామంలో నెలకొల్పిన హరితహారం నర్సరీ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేశాపూర్ లో కలెక్టర్ శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా పక్కనే ఉన్న నర్సరీని గమనించి అక్కడికి వెళ్లి పరిశీలించారు. నర్సరీలో విత్తనాలు మొలకెత్తకపోవడం, మొక్కలు ఏపుగా పెరగకపోవడం పట్ల కలెక్టర్ స్థానిక అధికారులపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. నర్సరీ నిర్వహణ ఇలా ఉంటే, హరితహారం మొక్కలు ఎలా నాటుతారని అధికారులను నిలదీశారు. నర్సరీ నిర్వహణను వెంటనే చక్కదిద్దాలని, హరితహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. మొలకెత్తని విత్తనాల స్థానంలో కొత్త మొక్కలు పెంచాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీఓ రవి తదితరులున్నారు.

జర్నలిస్టును పరామర్శించిన నాయకులు

నవతెలంగాణ- ఆర్మూర్



పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు వడ్ల తిరుపతికి ప్రమాదవశాత్తు చేతికి గాయం అయింది. విషయం తెలుసుకున్న బిజెపి నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి శుక్రవారం మామిడిపల్లి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి చోటుచేసుకున్న పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు కొంతం మురళి, యోగిత్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పైపుల రాజారెడ్డి జన్మదిన వేడుకలు



రాజారెడ్డిని సన్మానిస్తున్న వీడీసీ, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలకేంద్రానికి చెందిన పైపుల రాజారెడ్డి 85 వ పుట్టిన రోజు సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజ ప్రతి నిధుల ఆధ్వర్యంలో శుక్రవారం రాజారెడ్డిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రాజారెడ్డి గ్రామానికీ చేస్తున్న సేవలను భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు . ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ జీవితంలో కష్టం వచ్చిన సుఖం వచ్చిన ఒకే విధంగా జీవించాలన్నారు. కష్టం వచ్చినప్పుడు ఆత్మహత్య చేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. జీవితంలో 60 ఏండ్ల వరకు బిడ్డల కొరకు సంపాదిస్తూ వారి బాగోగులను చూసుకోవాలన్నారు. అనంతరం సమాజానికి సేవ చేస్తూ జీవితాన్ని గడపాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, తలారి మరియాసతీష్ , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్క్స్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలి



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/సిరికొండ

కారల్ మార్క్స్ 205 వ జయంతి, అరుణోదయ రామారావు 4 వ వర్ధంతి సందర్భంగా నగరంలో కోటగల్లీ ఎన్ఆర్ భవన్ లో న్యూడెమోక్రసీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మార్క్స్, అరుణోదయ రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు జన్నారపు రాజేశ్వర్, దేశెట్టి సాయిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో కార్మిక వర్గం పెట్టుబడి దారి వ్యవస్థను కూలదోసి సామాజిక ఆర్థిక విముక్తి తీసుకువచ్చేందుకు సంఘటిత విప్లవ చర్య చేపట్టాలని మర్క్స్ పేర్కొన్నారని అన్నారు. దేశం లో పీడిత ప్రజలు విముక్తి కావడానికి కమ్యూనిస్ట్ సిద్ధాంతమే ఏకైక మార్గమని, మర్క్స్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని అన్నారు. విప్లవ సాంస్కృతోద్యమ నేత ప్రజా కళాకారుడు, ప్రజా గాయకుడు కవి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక కార్యదర్శి ,న్యూడెమోక్రసీ నాయకులు అరుణోదయ రామారావు గోదావరి లోయ పాటలు, శ్రీకాకుళం గిరిజన పోరాట పాటలు తదితర ఉద్యమ గీతాలను ఊరూర తిరిగి ప్రచారం చేశారని అన్నారు. ప్రజా సమస్యలను పాటల రూపంలో జనాల్లోకి తీసుకెళ్లడని, నేడు దేశంలో పెట్టుబడిదారీ విధానం అన్ని రంగాల్లో విస్తరించిందని, కావున కార్మికవర్గ స్థాపన కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ, అరుణోదయ నాయకులు శివకుమార్, బండమీద నర్సయ్య, గోపాల్, శంకర్, దేవిక, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ :మండలంలోని గడ్కోల్ గ్రామంలో అరుణోదయ రామారావు నాలుగో వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా నాయకులు మార్క్స్ మాట్లాడుతూ... . ప్రజల ఆకలికేకలను,జీవిత గాధల్ని కళారూపాలుగా మలచి ఆడి పాడిన చైతన్య గొంతుక రామన్నది అని ఆయన అన్నారు. పీడిత, జనపక్షపాతి రామారావు అన్న అని అన్నారు. కళాకారులను సమీకరించి, దిక్కారస్వరాలతో శంఖారావం పూరించడమే రామారావు అన్నకు నిజమైన నివాళి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా నాయకులు మార్క్స్ ఏఐకేఎంఎస్ అధ్యక్షులు గులాబ్ హుస్సేన్, నిమ్మల భూమేష్, మల్కి సంజీవ్, మహేందర్, గొల్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



చెక్కులు అందజేస్తున్న సర్పంచ్, నాయకులు

మండలంలోని చౌట్ పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సట్టా లావణ్యకు రూ. 75వేలు, మారు రాజుబాయికి రూ. 25వేల ఆర్థిక సహాయం చెక్కులను సర్పంచ్ మారు శంకర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఏశాల నరసయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ముల రాజేందర్ రెడ్డి, బట్టు అశోక్, ఎలాల శంకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు తొత్తుగా కేంద్రప్రభుత్వం

- ఇంటింటికీ సీపీఐ జీపుజాతాలో రాష్ట్ర కార్యదర్శి పశ్యపద్మ

నవతెలంగాణ-ఆర్మూర్




మాట్లాడుతున్న పశ్యపద్మ

కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. బీజేపీకి హటావో.. దేశ్‌కి బచావో..ఇంటింటికీ సీపీఐ జీపు జాత. శుక్రవారం పట్టణంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్, ఇన్సూరెన్స్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచడమే కాకుండా వాటికి జీఎస్టీ రూపంలో ప్రజలను దోచి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆదాని, అంబానీలకు 1300కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక కులాల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజ్యాంగాన్ని గౌరవించకుండా రాజ్యాంగ సవరణలు చేయాలని చూస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి ప్రజలు ఓటు వేయొద్దని తెలిపారు. . డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు మాట్లాడుతూ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డ్ ఏర్పాటు చేస్తానని బాండ్ రాసిచ్చి మాట నిలబెట్టుకోకపోవడం అత్యంత మో సపూరిత వాగ్దానమైతే..దేశ ప్రధాని నల్లధనం కట్టడి చేసి పేదల బ్యాంక్ ఖాతాల్లో ఒక్కో కుటుంబానికి 15 లక్షల రూపాయలు వేస్తానని ఏ ఒక్కరికి 15 రూపాయలు వేసిన పాపాన పోలేదని అన్నారు. కార్యక్రమంలో స్వరూపరాణి, కంజర భూమయ్య, మౌలానా, కిష్టయ్య, తాజొద్దిన్, శ్రీనివాస్, నవీన్, శ్రీకాంత్, పరశురామ్. శుభాష్, ముత్యాలు, ఫెరోజ్, నగేష్, రహీం,అంజన్న, నడిపన్న తదితరులు పాల్గొన్నారు

ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

- బాజిరెడ్డి జగన్ మోహన్
- బీబీపూర్‌లో శ్రీ జగదాంబ సేవాలల్ అలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మండలంలోని బీబీ పూర్ తండాలోగల శ్రీ జగదాంబ సేవాలాల్ అలయ ఆరో వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, ఒలంపిక్ జిల్లా ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ హాజరయ్యారు. బోగ్ బండర్ కార్యక్రమం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఏ గ్రామంలో, ఏ తాండల్లో చూసిన ఆలయాలు అన్ని హంగులతో రూపుదిద్దు కున్నాయన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో ఆలయాలకు అవసరాల మేరకు నిధులను మంజూరు చేస్తున్నా రన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సత్క రించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శక్కరి కొండ కృష్ణ, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సాయిలు, యూత్ అధ్యక్షులు ఆమేర్ ఖాన్, అలయ కమిటీ చైర్మన్ జరుపుల రవి, సర్పంచ్ స్వరూప మోహన్, లక్ష్మీ తారా సింగ్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, రాంసింగ్, ఉపసర్పంచ్ రమేష్, నరేష్, క్యాషియర్ ఎల్ రవీందర్, బి జగదీష్, గిరిజనులు పాల్గొన్నారు.

గౌడన్నకి అండగా రాష్ట్ర ప్రభుత్వం

- ఈత వనంలో కేసీఆర్, ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గౌడ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరెల్లి నవీన్ గౌడ్, బుర్ర నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చౌట్ పల్లి గ్రామంలోగల ఈత వనంలో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన గీతన్న బీమా పథకం గీత కార్మికులకు ఎంతగానో బాసటగా నిలుస్తుందన్నారు. గీతన్న బీమా పథకం గీత కార్మికుల కుటుంబాలకు భరోసానిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మారు శంకర్, నల్ల కొండ శేఖర్ గౌడ్, ఆరెల్లి నర్స గౌడ్, చర్లపల్లి రాజా గౌడ్, ఆరెల్లి దశ గౌడ్, జమాల్ రమేష్, జమాల్ లక్ష్మీనారాయణ, కాశీం గంగాధర్ గౌడ్, దానయ్య నాగేష్ గౌడ్, రాము గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిదులు, నాయకులు

అంగన్వాడీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలిగా తార

నవతెలంగాణ-ఆర్మూర్



తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన తార ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ..ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి చేస్తానని తెలిపారు. తార ఎంపిక పట్ల అంగన్వాడి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంట్లో సిఎఫ్‌ఎల్ బల్బులు వాడాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇంట్లో అన్నీ సిఎఫ్ఎల్ బల్బులు వాడాలని ఏడిఈ తోట రాజశేఖర్ అన్నారు. విద్యుత్ భద్రత, పొదుపు వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండ్ లోని ప్రయాణికులకు, ఆర్టీసీ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు ఆదా చేసుకోవాలని ఇంట్లో అన్నీ సిఎఫ్ఎల్ బల్బులు వాడాలని, గీజర్ లకు బదులుగా సోలార్ ప్యానల్ పెట్టుకుంటే ఎలక్ట్రిసిటీ బిల్ తక్కువ వస్తుందని, విద్యుత్ పంప్ సెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని అన్నారు. ఇంటి ఎలక్ట్రిసిటీ బిల్లులను ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆన్లైన్ లో చెల్లిస్తే వినియోగదారులకు సమయం ఆదావుతుందని అన్నారు. ఎక్కడైనా ఎలక్ట్రిసిటీ సర్వీస్ తెగిపోయిన, వైర్లు పడిపోయిన సంబంధిత అధికారులకు తెలిపలని అన్నారు. సెల్ఫోన్ చార్జింగ్ పెట్టి మాట్లాడకూడదు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ అసిస్టెంట్ మెనేజర్ ఎంసి శంకర్, డి2 ఏఈ సుమిత, సెక్షన్ సిబ్బంది, ప్రయాణికుల పాల్గొన్నారు.

క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ శివారు క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ హైదరాబాద్ వారి సంయుక్త సహకారంతో బిజినెస్ ఇంటిలిజెన్స్, విజువల్ అనలిటిక్స్, డిజిటల్ మార్కెటింగ్, ఫైనాన్షియల్ ఎనలిటిక్స్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఐపిఈ నుండి ప్రొఫెసర్ ఎలమంచిలి రామకృష్ణ ముఖ్య వక్తగా ప్రసంగించారు. విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ అత్యంత అవసరమని వాటి ద్వారా మాత్రమే ఉద్యోగఉపాధి దొరికే అవకాశం మెండుగా ఉంటుందని తెలిపారు. సబ్జెక్టుతో పాటుగా ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ నేర్చుకోవడం వల్ల వారికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడం ద్వారా మాత్రమే మారుతున్న సాంకేతిక యుగంలో నిలుదొక్కుకోగలరని తెలిపారు. కేవలం పాఠాలు చదవడం వల్ల నైపుణ్యం పూర్తిగా పొందలేరని, అందుకోసం ఇలాంటి వర్క్ షాపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ ఆర్కే పాండు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త విజ్ఞానాన్ని నేర్చుకోవాలని సాంకేతిక పరిజ్ఞానం వల్ల మెండైన అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ వర్క్ షాప్ లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ నుంచి డాక్టర్ ఎం చంద్రశేఖర్, డాక్టర్ విజయకుమార్ రెడ్డి, డాక్టర్ నయీమ్ , రాకేష్ ఫణీంద్ర వివిధ అంశాలపై విద్యార్థులకు తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం సుధాకర్ ప్రతిమ పాశం సుధాకర్, అనూష, భరత్ వివిధ శాఖ అధిపతులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆర్మూర్

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసినందుకు శుక్రవారం దేగాం పిహెచ్‌సికి చెందిన కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులు శుక్రవారం దేగాం పిహెచ్‌సిలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 20 ఏండ్ల వెట్టి చాకిరి నుంచి విముక్తి చేసి మా కుటుంబాల్లో వెలుగు నింపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, హెల్త్ మినిస్టర్ హరీష్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో వైద్య ఉద్యోగులు జక్కుల మోహన్, సంతోష్ జగదీశ్వర్ మహేశ్వర్ జగ్జీవన్ పార్మసిస్ట్ పవన్, తదితరులు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకు?

- సర్వసభ్యసమావేశంలో ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-సిరికొండ



సమావేశంలో మాట్లాడుతన్న ప్రజాప్రతినిధి

ప్రతి మూడు నెలలకోసారి సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామాలలో నెలకొన్న సమస్యలపైన చర్చించుకుని పరిష్కారానికి కృషి చేయడానికి సర్వసభ్య సమావేశాలు ఏర్పాటు చేస్తారని, సర్వసభ్య సమావేశంలో సమస్యలపైన ఫిర్యాదులు వచ్చిన వాటిని పరిష్కరించకపోవడంతో విసుకు చెందిన ప్రజా ప్రతినిధులు, సమస్యలు పరిష్కారం కానీ సర్వసభ్య సమావేశాలు ఎందుకని అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొందరు అధికారులు గైర్హాజరయ్యారని, గత సమావేశాలలో సమస్యల గురించి అనేకసార్లు విన్నవించినప్పటికీ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని, సమస్యలు పరిష్కరించకపోతే గ్రామాలలో ప్రజలు సమస్యల గురించి తమను నిలదీస్తారని, ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ సమస్యలు అనేకం ఉన్నాయని పలుమార్లు సమావేశంలో విన్నవించిన విద్యుత్ అధికారులలో చలనం లేదని అన్నారు. ఆరోగ్యశాఖ పరిధిలో మూడు సంవత్సరాల నుండి హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ సమావేశాలు నిర్వహించలేదని, రెవెన్యూ శాఖలో కూడా అనేక సమస్యలు ఉన్నాయని, అధికారులను అడుగుదామంటే రెవెన్యూ శాఖ అధికారులు సమావేశానికి హాజరు కాలేదని, సర్పంచులు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. నామమాత్రంగా నిర్వహించే సమావేశాలు తమకు వద్దని ఖరాకండిగా సమాధానం చెప్పారు. ఎంపీపీ స్పందిస్తూ త్వరితగతిన సమస్యల పరిష్కారం చేయిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలవత్ సంగీత రాజేందర్, వైస్ ఎంపీపీ తోట రాజన్న ఏఎంసి చైర్మన్ కమ్మర్పల్లి గుణవీర్ రెడ్డి ,ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, సొసైటీ చైర్మన్ మైలారం గంగారెడ్డి సర్పంచులు ఎన్నం రాజారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోడెండ్ల రమేష్, ఎంపీటీసీలు సతీష్ పటేల్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆరేపల్లి సర్పంచ్

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని ఆరేపల్లి సర్పంచ్ కొమ్ము యాదగిరి కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి, శాసనసభ్యులు సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట్ పీఏసీఎస్ చైర్మన్ నల్లవెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలి

- వజ్రఖండి సర్పంచ్ సంజీవ్ పాటిల్



నవతెలంగాణ-జుక్కల్

కంటి వెలుగు శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని వజ్రఖండి సర్పంచ్ సంజీవ్ పటేల్, ఉప సర్పంచ్ బాలమణి పేర్కొన్నారు. శుక్రవారం రెండవ విడతలో ఉచిత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్, ఉప సర్పంచ్ శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు కంటి పరీక్షలు చేసుకుని కండ్ల అద్దాలు, చుక్కల మందు పొందాలన్నారు.

ఘనంగా కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలో బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేకేసీ బోధన్ కన్వీనర్ నాగునూర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ రాచర్ల భాస్కర్ రాజ్ మాట్లాడారు. కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి గ్రామీణ ప్రాంత ప్రజలకు తన వంతుగా ఉచిత సేవలను అందిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆయన అన్నారు. ఆయన రాజకీయ రంగంలో మరింత రాణించాలని రాజశేఖర్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరారు. కార్యక్రమంలో బండ మధు సంజీవ్ యువకులు తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం కూలి పనులు చేయండి

ఎంపీడీవో



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-మద్నూర్

నిబంధనల ప్రకారం కూలి పనులు చేయాలని ఎంపీడీవో సూచించారు. శుక్రవారం మండలంలోని శాఖాపూర్ గ్రామంలో ఉపాధి పనులు పరిశీలించి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. రోజు వారి కూలి రూ.270 పొందాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎంకే పటేల్, ఎంపీడీవో, ఏపీవో, టీఏలు, ఈసీలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సమ్మెలో పారిశుద్ధ్య కార్మికులు, కారోబార్లు

నవతెలంగాణ-కోటగిరి

ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 51ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కోటగిరి ఉమ్మడి మండలంలోని పంచాయతీ కారోబార్లు, పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారోబార్ల సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రూ.21వేల వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆయుబ్, జాకీర్, రజిని, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ-భిక్కనూర్


వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. వారికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అధికార పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి రానున్న ఎన్నికల్లో అధికార పార్టీని ఓడించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కుంట లింగారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దుంపల మోహన్‌రెడ్డి, లింబాద్రి, సిద్ధాగౌడ్, రవి, శ్రీనివాస్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-సదాశివనగర్

గీత కార్మికులకు గీత బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు సీఎం కేసీఆర్ ప్రకటించడంతో గీత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ చిత్రపటాలకు మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు నర్సాగౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని భయంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన హనుమాన్ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ శుక్రవారం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అలాగే మండల సమీపంలోని నల్లమడుగు చౌరస్తాలో గల జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటీ రమేష్ కోడలు దీపిక శ్రీరామ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, భయంపల్లి సర్పంచ్ బాలయ్య, వైస్ ఎంపీపీ విట్టల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దివిటి రమేష్, ఎంపీపీ గరీబున్నీసా నహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచులు నరసింహులు, పద్మ నాగరాజు, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి అట్టెం శీను, మండల నాయకులు పర్వయ్య, రాజిరెడ్డి, సాయిలు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లను పరిష్కరించాలి

- 12వ రోజుకు చేరిన వీఓఏల సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

బోధన్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న వీవోఏల సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు కొనసాగింది. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలో తెలంగాణ ఐకేపీ వీవోఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ బోధన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో మండల వీవోఏల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమ్మెకు ఇండియా ప్రజాబంధు పార్టీ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓపిర్, కార్యదర్శి అరుణకుమార్, జయంతి, అరుణ్‌కుమార్, మల్లె రమేష్ సంఘీభావం తెలిపారు. వీఓఏల డిమాండ్లను సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు సమర్పిస్తామని నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా సీఎం దృష్టికి వెళ్లే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సమ్మెలో మండల అధ్యక్షులు కే వెంకటేష్, ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, రమేష్, నాగయ్య, శ్రీలత, రేఖ, సునీత, పంచశీల, కరుణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె

ఎడపల్లి : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఇందిరాక్రాంతి పథం (ఐకేపీ)లో వీవోఏలుగా పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్ర వారానికి 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏలకు ఆసేన్ వర్క్ చేయడానికి మొబైల్ ఫోన్, అలాగే డేటా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులను అందజేయాలని తెలిపారు. శ్రీనిధి నుంచి రూ.5వేలు ఇప్పించాలని, తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అంగీకరించి తమకు న్యాయం చేయాలని కోరారు. సమ్మెలో పోచయ్య, సుదర్శన్, మాధవి, గౌతమి, రేణుక, లక్ష్మణ్, కుమ్మరి పుష్ప, మంజుల, చామంతి తదితరులు పాల్గొన్నారు.



వర్ని : వీవోఏల సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ మద్దతు..

వర్ని : వర్ని, చందూర్ మండలాల వీఓఏల సమ్మె 12వ రోజుకు చేరగా.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ.. వీవోఏలు చాలీచాలని జీతాలతో నెలకు రూ.3900 తీసుకుంటూ కుటుంబాలను వెల్లదీస్తున్నారని పేర్కొన్నారు. జీతం కూడా మూడు నెలల్లో ఆరు నెలలకోకసారి ప్రభుత్వం చెల్లిస్తుందని, ఆ జీతం వారి కుటుంబ పోషణకు ఎటూ సరిపోదని, కాబట్టి వీవోఏలకు నెలకు రూ.18వేలు జీతం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీమా సౌకర్యం ఏర్పాటుతో గుర్తింపు కార్డు ఇవ్వాలని పేర్కొన్నారు. వారి డిమాండ్లను కేసీఆర్ ప్రభుత్వం నెరవేర్చకుంటే కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ డేలిగేట్ గంగాప్రసాద్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు, మొయినొద్దీన్, దయానంద్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : తమను రెగ్యులరైజేషన్ చేసేవరకూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

8వ రోజుకు జీపీ కార్యదర్శుల సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

గాంధారి : జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె 8వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే 4సంవత్సరాల కాలాన్ని సర్వీసుగా గుర్తించి వెంటనే గ్రేడ్ 4 సెక్రెటరీగా చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండలంలోని జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మెకు సర్పంచ్‌ల పూర్తి మద్దతు..

జుక్కల్ : జేపీఎస్‌ల సమ్మెకు సర్పంచ్‌లు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బొంపెల్లి రాములు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె న్యాయమైనదేనని అన్నారు. రెండేండ్లు పూర్తయితే పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ నాలుగేండ్లు గడుస్తున్నా ఇంకా ఊసే లేదని అన్నారు. కార్యక్రమంలో రవిపటేల్, సాయిలు, కపిల్ పటేల్, కిషన్, నాయకులు శివాజీపటేల్, సదు పటేల్, శివరైజ్ దేశాయి, హన్మండ్లు, జేపీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మె శుక్రవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరింది. సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వద్దకు వెళ్లి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు వారికి సంఘీభావం తెలిపారు. వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, బాణాపూర్ సర్పంచ్ కవిత నర్సింలు, బాణాపూర్ తండా సర్పంచ్ పీర్‌సింగ్ సంఘీభావం తెలిపారు.

మానవహారం నిర్వహించిన కార్యదర్శులు..



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

సదాశివనగర్ : సదాశివనగర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం కామారెడ్డిలో మానవహారం నిర్వహించారు. వీరి సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ సంఘీభావం తెలిపింది. కార్యక్రమంలో జూనియర్ కార్యదర్శులు రాజు, జగన్, నాగరాజు, దేవిసింగ్, సతీష్, ప్రశాంత్, రాజ్యాలక్ష్మీ రాధ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల ర్యాలీ..

బోధన్ : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె 8వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు సమ్మె శిబిరం నుంచి బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు సంవత్సరాల శిక్షణ కాలాన్ని పూర్తి చేయడం జరిగిందని, కావున ప్రభుత్వం తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, యూనియన్ నాయకులు సుధాకర్, మహేందర్, రాజీవ్‌గాంధీ, బాలకృష్ణ, విశ్వనాథ్, నాగార్జున, రవి, హరిత, శైలజ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సెక్రెటరీల సమ్మెకు సంఘీభావం తెలిపిన జడ్పీటీసీ..

పిట్లం : డిమాండ్ల సాధనకై జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు నిర్వహిస్తున్న శాంతియుత సమ్మెకు స్థానిక జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రెటరీల సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెక్రెటరీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించి వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-దోమకొండ/తాడ్వాయి

మహిళా సంఘం సభ్యులు రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంబరిపేట్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలకు చేపల పెంపకం కోసం 8 యూనిట్స్ మంజూరైన వాటిని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, గ్రామ సంఘం మహిళలు, మహిళా సంఘం ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ, శ్రీనిధి తదితర రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. మహిళలు ప్రతి కుటుంబంలో 4 నుంచి 5 వరకు ఆదాయ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయ అనుబంధమైన పాడి పరిశ్రమ పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, కూరగాయల సాగు, చేపల పెంపకం వంటివి చేపట్టి అనేక లాభాలు సాధించాలన్నారు. ఉపాధి హామీలో ఫిష్ పాండ్ ఏర్పాటు చేసుకొని కూడా చేపలు పెంచవచ్చని, సోలార్ ద్వారా కరెంటు ఉత్పత్తి చేపట్టాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణం ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలలో దోమకొండ మండలం మోడల్‌గా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, ఎంపీపీ శారదా, ఎంపీడీఓ చిన్నారెడ్డి, తహసీల్దార్, సర్పంచ్ సలీం, ఎంపీటీసీ రాజేశ్వర్, డీపీఎం రమేష్‌బాబు, వకుల, సీసీలు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్..

తాడ్వాయి : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం సమీపంలో గల ఈవీఎం గోదాములను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం సందర్శించారు. కేంద్రాల్లో ఉన్న ఈవీఎంల, వీవీ ప్యాడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకుడు సాయిభుజంగరావు, అధికారులు పాల్గొన్నారు.

సమ్మెలో పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-బోధన్

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్స్, స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లను, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయతీ కార్యదర్శిగా హోదా కల్పించి రూ.20500 వేతనం మంజూరు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి 51 జీవోను అనుసరించి వారికి ప్రత్యేక హోదా కల్పించి రూ.15,500 వేతనం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించాలని, వేతనాలను ప్రభుత్వమే నేరుగా సిబ్బంది ఖాతాలో జమ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, మరణించిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో యూనియన్ అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి శరత్, కోశాధికారి పోశెట్టి, వీరేశం, బాలకృష్ణ, విజయ్, లక్ష్మి సక్కుబాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు

ఘనంగా బుద్ధ పౌర్ణమి

నవతెలంగాణ-బోధన్

మండలంలోని హూన్స, మందర్న, ఖాజాపూర్, బిక్నెల్లి గ్రామాలలో బుద్ధ పౌర్ణమి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచశీల నియమాలను పఠించారు. ప్రతి ఒక్కరూ దుర్వ్యసనాలను వదిలి బుద్ధుని బోధనలు అనుసరించి సన్మార్గంలో నడుచుకోవాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో బస్వంత్, లక్ష్మణ్, భీంరావు, అలోక్ తదితరులు పాల్గొన్నారు.

శక్కర్‌నగర్‌లో..

బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల సావిత్రిదేవి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో బుద్ధ పౌర్ణమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మావతి పాల్గొని మాట్లాడారు. అనంతరం బుద్ధుని ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నల్ల గంగారెడ్డి, బోధన్ ఇంచార్జ్ నల్వాల రమేష్, బోధన్ సభ్యులు రజిత, వాణి, రాజు, మల్లయ్య, రవికాంత్, కమల కుమారి, అప్పలనాయుడు, కె.లక్ష్మణ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ట్యూషన్ సౌకర్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-బోధన్

10 తరగతి విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ట్యూషన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మాస్టర్ ట్యూషన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ బోధన్ జోన్ మేనేజింగ్ డైరెక్టర్ గోపికృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద పదవ తరగతి విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మాస్టర్ ట్యూషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. మాస్టర్స్ ట్యూషన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో రాబోవు విద్యా సంవత్సరంలో 10వ తరగతి అభ్యసించే విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా 'మాస్టర్స్ ట్యూషన్ సెంటర్' ఆధ్వర్యంలో ఉచిత విద్యా బోధన ప్రారంభించినట్టు తెలిపారు. విద్యార్థులకు సేవ చేయా లనే ఉద్దేశంతో రుద్రూర్ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్, మేడంపూడి దత్తు వరప్రసాద్ సహకారంతో వేసవి ఉచిత శిక్షణ ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ 30రోజుల శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం, భౌతిక రసాయన, జీవశాస్త్రం సబ్జెక్టులను విషయ నిపుణులచే బోధించడం జరుగుతుందన్నారు. ఈ సదావకాశాన్ని సమీప ప్రాంతాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-రామారెడ్డి

కాంట్రాక్ట్ వైద్య సిబ్బందిని క్రమబద్ధీకరణ చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాంట్రాక్ట్ వైద్య సిబ్బంది శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఫార్మసిస్ట్ స్వాతి మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ బేసిక్‌పై పనిచేశానని, జాబితాలో రామారెడ్డి నుంచి నాపేరు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు సురేష్, సిబ్బంది భీం, జానకమ్మ, శ్రీధర్, శ్రీహరి, దేవాలక్ష్మి, పవన్, మంజుల, రాజు తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో అడ్మిషన్లు చేయొద్దు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వేసవి సెలవు దినాల్లో ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్లు చేయొద్దని డీఈఓ దుర్గాప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమానులు ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ ఎంఎస్ నెం 01/ఈడిఎన్ తేదీ 01.01.1994) ప్రకారం వేసవికాలం సెలవులు ముగిసిన తర్వాతనే, 2023-24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు తీసుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమించిన పాఠశాల యాజమానిపై, పాఠశాల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటమని తెలిపారు. ఈ విషయాన్నీ పరిగణనలోకి తీసుకొని విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాలలు ప్రారంభమైన తర్వాతనే పాఠశాలల్లో పిల్లలను అడ్మిషన్లు చేయించాలని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలు, కోచింగ్ సెంటర్స్ తక్షణమే ప్రభుత్వ గుర్తింపును పొందాలని, అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్లు, ప్రైవేటు పాఠశాలలు నిర్వహించినట్లు తెలితే ఆ యాజమాన్యాలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై మాయావతి వైఖరి తెలపాలి

ఎంఎస్‌పీ అండ్ ఎంఆర్పీఎస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎస్సీ రిజర్వేషన్లపై మాయావతి స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని ఎంఎస్‌పి అండ్ ఎమ్మార్పీఎస్ నిజాంబాద్ జిల్లా కమిటీ నాయకులు అన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంఎస్పి అండ్ ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి ఈ నెల 7న వస్తున్న మాయావతి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మీద స్పష్టమైన వైఖరిని ప్రకటించి రావాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని కాపుల రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ వర్గీకరణ గురించి మాట్లాడకపోవడం అంటే వ్యతిరేకతఅని అన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి నాగభూషణం మాదిగ ఎం ఎస్ పి కోఆర్డినేటర్ డల్లా సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కనక ప్రమోద్ మాదిగ యమునా మాదిగ ఖానాపూర్ రాములు మాదిగ పాల్గొన్నారు.

ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

- నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్/డిచ్‌పల్లి

కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని కేశాపూర్, డిచ్ పల్లి మండలంలోని బర్దిపూర్ గ్రామాలలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ తో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యం నిల్వలను పరిశీలించిన కలెక్టర్, వాటిని వెంటదివెంట బాయిల్డ్ మిల్లులకు పంపించాలని సూచించారు. తడిసిన ధాన్యం తరలింపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని ఆరా తీశారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, వాటి తరలింపు, రైతులకు బిల్లుల చెల్లింపులు తదితర వివరాల గురించి కలెక్టర్ ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులను కలిసి కొనుగోలు కేంద్రాల వద్ద పరిస్థితి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించే వివరాలతో కూడిన ట్రక్ షీట్ రిపోర్ట్‌ను పరిశీలించారు. తడిచిన ధాన్యం విషయమై ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు మేరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం



సమస్యలు తెలుసకుంటున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

జరుగుతోందని రైతులకు భరోసా కల్పించారు. మునుపెన్నడూ లేని విధంగా ప్రస్తుత సీజన్‌లో ఏకబిగిన కురుస్తున్న అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ విపత్కర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, రైతులను ఆదుకునేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు వీలుగా ఎక్కువ సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ లో జాప్యానికి తావులేకుండా పెద్ద సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వలను తక్షణమే అన్ లోడింగ్ చేసుకుని వాహనాలను వెంటదివెంట కొనుగోలు కేంద్రాలను పంపించేలా మిల్లర్లు చొరవ చూపాలన్నారు. ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని తహశీల్దార్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగిన నీడను అందించేలా షామియానాలు, తాగునీటి వసతి వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, అకాల వర్షాల బారి నుండి పంట దిగుబడులను కాపాడుకునేందుకు వీలుగా సరైన ప్రణాళికతో పంటలు సాగు చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ రైతులు హితవు పలికారు. ప్రతీ సంవత్సరం ఏప్రిల్ మాసంలో అకాల వర్షాలు కురుస్తూ కొంతవరకు పంటను నష్టపోవాల్సి వస్తోందన్నారు. ఈ నష్టాన్ని నివారించుకునేందుకు మార్చి నెలాఖరు నాటికే దిగుబడులు చేతికందేలా ముందస్తుగానే పంటలు వేయాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ చంద్రప్రకాశ్, డీసీఓ సింహాచలం, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ జగదీష్, నిజామాబాద్ ఆర్డీఓ రవి, సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు, రూరల్ తహశీల్దార్ అనిల్, ఎంపిడీవోలు మల్లేష్, శ్రీనివాస్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలతోనే కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు

- 25 కోట్ల మంది అన్నానికి దూరమయ్యారు
- ప్రముఖ ఆర్థిక రాజకీయ విశ్లేషకులు ఎస్ వీరయ్య



మాట్లాడుతున్న రాజకీయ విశ్లేషకులు వీరయ్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు మూలంగా కార్పొరేట్ శక్తులు లక్షల కోట్లు ఆర్జించటానికి అవకాశాలు కలిగాయని, పేదలు నిరుపేదలుగా మారి 25 కోట్లమంది అన్నానికి దూరమయ్యారని, ప్రముఖ ఆర్థిక, రాజకీయ రంగ విశ్లేషకులు ఎస్ వీరయ్య అన్నారు. ఎన్నికలలో ప్రయోజనం పొందటానికి మతాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలలో విభజన రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు. శుక్రవారం నిజామాబాద్‌నగరంలోని ప్రెస్‌క్లబ్ లో ఎంప్లాయిస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంబానీ ఆదానీలు ఆకస్మాత్తుగా కోట్ల రూపాయలు అర్జించటం వెనుక మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలు కారణమని అన్నారు. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగనామం పెట్టిన వారికి మాఫీలు చేయటం. ఇన్కమ్ టాక్స్, ఇతర టాక్స్‌లను తగ్గిస్తున్నారన్నారు. డొల్ల కంపెనీలు పెట్టి కోట్లు ఆర్జిస్తున్న వారిపై ఈడీలు, సిబిఐల దాడులు ఉండవని కేవలం ప్రతిపక్ష పార్టీలపైనే దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసి పార్టీలో చేర్చుకున్న తర్వాత దాడులు ఆగిపోయాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, మెడికల్ రిప్స్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు.

వేంపల్లి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-ముప్కాల్



శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జయంతిని పురస్కరించుకుని వేంపల్లి గ్రామంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన సత్రం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన సత్రం విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక సొసైటీ ఛైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రూ. 25వేల విరాళం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో నిర్మిస్తున్న నూతన అయ్యప్ప ఆలయానికి గ్రామానికి చెందిన చింత నాగరాజు మానస దంపతులు రూ.25వేల విరాళం అందజేశారు. శుక్రవారం విరాళం మొత్తాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. వారిని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బద్దం రాజేష్, అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, చంద్రశేఖర్, లుక్క గంగాధర్, పెంట కిషన్, చింత ప్రదీప్, చింత గణేష్ పాల్గొన్నారు.

నీట్ 2023 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఆదివారం జరగబోయే నీట్-2023 పరీక్షకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్ష ఆదివారం రెండు గంటల నుండి ఐదు గంటల 20 నిమిషాల వరకు ఉంటుందనినేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) సిటీ కో ఆర్డినేటర్ భాస్కర్ మేరీగ ఒక ప్రకటనలో తెలిపారు. కానీ అభ్యర్థులు మాత్రం 11 గంటల 30 నిమిషాల నుండి అనుమతిస్తారు. ఒకటిన్నర వరకు చివరి సమయంగా నిర్ణయించినట్టు పేర్కొన్నారు. అభ్యర్థులు 11:30 నుంచి 1:30లోపు హాజరు కావాలని, దీనికి సంబంధించిన పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్టు నిజామాబాద్‌కు సంబంధించిన పది సెంటర్లలో 3183 అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు కాబోతున్నట్లుగా పేర్కొన్నారు. సెంటర్లకు అబ్జర్వర్లను, ఇన్విజిలేటర్లను, చీఫ్ సూపరింటెండెంట్లను నియమించినట్లు పేర్కొన్నారు. పరీక్ష రాయబోతున్న అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) సిటీ కోఆర్డినేటర్ భాస్కర్ మెరిగ ఒక ప్రకటనలో తెలిపారు

సెల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించబడ్డ ఆరు సెల్ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ విజయ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు లక్షల విలువ చేసే మొబైల్ లను సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఒకటో పోలీస్ స్టేషన్ సిబ్బంది అలాగే ఐటి సెల్ టీం కలిపి ట్రేస్ చేసి గుర్తించినట్టు పేర్కొన్నారు.

బ్యాంకు లింకేజీ లక్ష్యం సాధించడానికి కృషి చేయాలి

డీఆర్‌డీఏ, డీఆర్డీఓ పీడీ చందర్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



బ్యాంకు లింకేజీ లక్ష్యం 1032 కోట్ల రూపాయలు సాధించడానికి అందరు కలిసి కృషి చేయాలని,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా పప్పు దినుసులు యూనిట్లు, పసుపు యూనిట్లు తదితర 17రకాల యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతమై అభివృద్ధి చెందాలని డిఆర్‌డిఎ, డిఆర్‌డిఓ పిడి చందర్ నాయక్ సూచించారు. శుక్రవారం ఇందూరు జిల్లా మహిళా పరస్పర సహకార సమాఖ్య 69న కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలోని ట్రైజం సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిడి చందర్ నాయక్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం 2022-23 మాదిరిగానే ఈ ఆర్థిక సంవత్సరం (2023-24)లో కూడా బ్యాంకు లింకేజీ లక్ష్యం 1032 కోట్లు సాధించడానికి అందరు కలిసి కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో జిల్లా సమాఖ్య ద్వారా పప్పు దినుసుల యూనిట్ ఏర్పాటు చేయబోతున్నమని తెలిపారు. మండల సమాఖ్యలు, గ్రామ సంఘాలు కూడా సబ్సీడి రుణాల ద్వారా యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఆదాయం పెంపొందించుకోవాలని సూచించారు.ఐకెపి ద్వారా జిల్లాలో 61 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నందున మండల సమాఖ్యల అధ్యక్షులు వరి ధాన్యం కేంద్రాలను సందర్శించి కొనుగోలు కేంద్రాల నిర్వహణలో సహకారం అందజేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఏపీ డి మధుసూదన్, డిపిఎం ఫైనాన్స్.శ్రీనివాస్, సంధ్యా రాణి, నీలిను, రాచయ్య,మారుతి, సాయిలు, శ్రీనిధి రాందాస్, సరోజినీ జిల్లాసమ్యా అధ్యక్షురాలు విప్లవకుమారి, కోశాధికారి వనిత, కార్యదర్శి లక్ష్మీ, జిల్లా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్‌లో ఇన్కమ్ టాక్స్ కోతలను మానుకోవాలి

ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పెన్షన్‌లో ఇన్కమ్ టాక్స్ కోతలను మానుకోవాలని ఏప్రిల్ నెల నుండి పెన్షనర్లకు ఆదాయపనున కోతవిధించడాన్ని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్ కోశాధికారి ఈవిల్ నారాయణ అన్నారు. శుక్రవారం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘాలను సంప్రదించకుండా వ్యక్తిగత అంగీకారం లేకుండా ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెల నుండే పెన్షన్‌లో ఆదాయపన్ను కోత విధించడాన్ని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఎవరెవరికి ఏమి మినహాంపులు ఉన్నాయో తెలుసుకోకుండా ఈ విధంగా నెలనెలా ఇన్కమ్ టాక్స్‌ను పెన్షన్‌లో కోత చేయడం సమంజసం కాదని జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, కోశాధికారి ఈవీయల్ నారాయణ పేర్కొన్నారు. ముందుగా సమాచారం ఇచ్చి, వ్యక్తిగత అంగీకారం తీసుకొని మినహాయింపు చేయాలని కోరుతున్నామని, పెన్షనర్లకు ఆదాయపన్ను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్న తరుణంలో ప్రభుత్వా ఇటువంటి చర్యలను, ప్రతి పెన్షనర్ వ్యతిరేకించాలని. వారు కోరారు. ఈ కోతలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని త్వరలో తెలియజేస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

వీవోఏల సమస్యలను పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు
- 12వ రోజు వీవోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-నిజామాబాద్/కమ్మర్‌పల్లి/డిచ్‌పల్లి/ముప్కాల్


ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌బాబు అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన సమ్మె శిబిరంలో శుక్రవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఐకెపి వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాల్లో మహిళలకు, ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉండే వారి సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయటం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం కింది తరగతి కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయటం బాధ్యతారహితమని తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలు పరిష్కరించే అంతవరకు ఐకెపి వీవోఏలు ఐక్యంగా పోరాడాలని వారికి సిఐటియు అండగా ఉంటుందని అన్నారు. స్పందించని ఎడల ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని, రాష్ట్రంలోని వివిధ కార్మికుల సంఘీభావం ప్రకటించటం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వేల్పూర్ మండల ఐకెపి వివోఏల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ఐకెపీ వీవోఏలు చేస్తున్న నిరవధిక వారు మాట్లాడుతూ అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో భాగస్వాములై ఆ పథకాల విజయానికి తమవంతుగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం వివోఏల పట్ల చిన్నచూపు చూడకుండా కనికరించాలన్నారు. కార్యక్రమంలో మండల ఐకేపీ వీఓఏ ల సంఘం సభ్యులు సుభాష్, మధురిమ, రాజశ్రీ, రజిత, అనూష, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: వీవోఏలు తమ డిమాండ్ల సాధనకై చేపట్టిన సమ్మెను మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు కొనసాగింది. గ్రామీణాభివృద్ధి శాఖ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముప్కాల్ మండల అధ్యక్షురాలు అరుణ, వీవోఏలు మంజులత, కళావతి, భాగ్యలక్ష్మి, కావ్య, అర్చన, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని మహిళా సంఘాల వీఓఏలు చేపట్టిన సమ్మెలో వారు మాట్లాడుతూ.. గ్రామాలలో అన్ని రకాల ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వం పనులు చేయించు కుంటుందని, కానీ తమకు చాలీచాలని జీతాలు ఇచ్చి వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు. నెలకు రూ. 18వేలు జీతం ఇవ్వాలని అన్నారు.

డిచ్‌పల్లి.: వీవోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వేంటనే నెరవేర్చాలని ఐకేపీ వివోఏ డిచ్ పల్లి, అధ్యక్షులు, ఇందల్ వాయి మండల అధ్యక్షురాలు కె సరళ, ప్రధాన కార్యదర్శి కె రాము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ ఉద్యోగులకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం, అర్హులైన వారందరికీ సీసీలుగా నియమించాలని, యూనిఫామ్ కేటాయించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ. 10లక్షల కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని వారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సువర్ణ, కోశాధికారి మమతా,సభ్యులు కవిత, సౌమ్య, అరుణ,స్వప్న, అలేఖ్య, రాధికా, లావణ్య, భాగ్య మౌనిక పాల్గొన్నారు.



వేల్పూర్‌లో వీవోఏలకు మద్దతు తెలుపుతున్న రమేస్‌బాబు

గంగమ్మతల్లి జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-మోపాల్


మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో గంగమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారంగంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగాజలంతో వలతో సంప్రదాయ రీతిలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామశివారులోని గంగమ్మతల్లి ఆలయ శిఖరానికి అభిషేకం చేశారు. ఆదివారం సాయంత్రం బోనాలు తీస్తామని, ప్రతి సంవత్సరం వర్షాకాల సమయంలో ఇలా బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం ప్రతినిధులు రాములు, బాబు సాయిలు పోశెట్టి శ్రీనివాస్ గణేష్ పాల్గొన్నారు.

ముగ్గురు బీహార్ వాసుల అరెస్టు

- తిర్మన్‌పల్లి మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు
- తపంచ తుపాకి, రెండు బుల్లెట్లు, మోటార్ సైకిల్, ఫోన్లు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన నిజామాబాద్ ఏసిపి కిరణ్ కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిర్మన్ పల్లి గ్రామ శివారులో గతనెల 23న జరిగిన మర్డర్ కేసును పోలీసులు ఛేదించి బీహార్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ ఏసిపి ప్రవీణ్ కుమార్, సీఐ కృష్ణ తెలిపారు. గతనెల 23 న రాత్రి సమయంలో మృతుడు నబిసాబ్ అలియాస్ అక్బర్ ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి మృతుని స్నేహితుడు మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామానికి చెందిన జావీద్‌తో కలిసి మద్యం తాగాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన వారు మకూ గంజాయి కావాలని అడగగా, వాళ్ళకు గంజాయి తీసుకువస్తానని జావీద్ చెప్పి వెయ్యి రూపాయలు తీసుకొని గాంధారి ఎక్స్ రోడ్డుకు తీసుకుపోయి జావీద్ అక్కడ నుండి పారిపోయాడు. నబీసాబ్, జావీద్ కలిసి కావాలనే తమ దగ్గర వెయ్యి రూపాయలు తీసుకొని గంజాయి తీసుకురాకుండా మోసం చేశారని నబీసాబ్‌ను డిచ్ పల్లి మండలంలోని రాంపూర్ డి గ్రామ శివారులోని విశ్వ ఆగ్రోటెక్‌లో ఉన్న తమ రూమ్ కు తీసుకుపోయారు. గంజాయి తేలేదనే కోపంతో చంపాలనే ఉద్దేశ్యంతో తుపాకితో బెదిరించి, ముఖంపై చేతులతో కొట్టి గది నుండి రోడ్ మీదకు గుంజుకుంటు పోయి తలను రోడ్డుకి కొట్టి పక్కనున్న ఖాళీ స్థలంలో కాళ్ళు పట్టి గుంజుకుపోయి నోరు మూసి గొంతు నులుమి హత్య చేశారని చెప్పారు. ఈనెల 4న నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద డిచ్‌పల్లి సీఐ కె కృష్ణ, ఇందల్ వాయి ఎస్ఐ నరేష్ నిందితులను అదుపులోనికి తీసుకున్నారు. విచారణచేసి నబీసాబ్ హత్యకుసులో నిందితులుగా గుర్తించి వారిని అరెస్ట్ చేశామన్నారు. వారిని నిజామాబాదు కోర్ట్ లో శుక్రవారం ప్రవేశపెట్టినట్లు వివరించారు. హత్యకు ఉపయోగించిన వస్తువులను నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నామని వారి వద్ద బీహార్ నుండి తెచ్చుకొన్న ఒక తపంచ తుపాకి,"రెండు బుల్లెట్లు రౌండ్స్, మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్లు ఉన్నాయన్నారు. మృతుని భార్య షేక్ అమ్రిన్ బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు వివరించారు. మృతుడు షేక్ నబిసాబ్ అలియాస్ అక్బర్ హమాలి పని చేస్తుండేవాడు. డిచ్ పల్లి మండలంలోని రాంపూర్ డి గ్రామంలోని విశ్వ ఆగ్రో టేక్ లో కూలిపనుల నిమిత్తం గత కొన్ని ఏళ్ల క్రితం బిహార్ రాష్ట్రానికి చెందిన ఏ-1 సికేంద్రకుమార్, ఏ-2 రోహిత్ కుమార్, ఏ-3 ధర్మేంద్ర కుమార్ శిరోమణి వచ్చారని తెలిపారు. ఇంచార్జి నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సి.హెచ్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నిజామాబాద్ ఏసిపి యం.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో టెక్నాలజీ ద్వారా కేసును ఛేదించిన డిచ్‌పల్లి సిఐ కె.కృష్ణ, ఇందల్ వాయి ఎస్ఐ బి.నరేష్, పోలీస్ సిబ్బంది రాజేశ్వర్, సర్దార్, లింగం , రఘు, రంజిత్ , శ్రీనివాస్, శ్రీనివాస్, కిశోర్ కుమార్ ను అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కిరణ్‌కుమార్

యువత బుద్ధుడిని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ శక్తి కేంద్ర ఇంచార్జ్ చెన్న శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హౌసింగ్ బోర్డ్ పార్కులోని గౌతమ బుద్ధుని 2,587వ జయంతిని పురస్కరించుకొని బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు యామాద్రి భాస్కర్ మాట్లాడుతూ.. గౌతమ బుద్ధుని మార్గంలో సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే మార్గంలో దేశాభివృద్ధికై కృషి చేస్తున్నారని తెలిపారు. నేటి యువత ఆవేశాలకు వెళ్లి అనర్థాలు తెచ్చుకోకుండా గౌతమ బుద్ధున్ని ఆదర్శంగా తీసుకొని ప్రేమ, శాంతితో తమ లక్ష్యాలను సాధించుకోవడానికై కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్ణం కృష్ణ గౌడ్, గిరిజన మోర్చ పట్టణ అధ్యక్షులు కేలోత్ పీర్ సింగ్, ఓబీసీ మోర్చా పట్టణ కార్యదర్శి బట్టు రాము, ఎలిగేటి విట్టల్, వేముల లింగోజి తదితరులు పాల్గొన్నారు.